



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 26 జనవరి 2026 పేజీలు 11


### గణతంత్ర వేడుకలకు

## సర్వం సిద్ధం

- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- జాతీయ జెండాను ఆవిష్కరించనున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 25) :** దేశం మనదే... తేజం మనదే.. ఎగురుతున్న జెండా మనదే.. అంటూ ప్రతీ భారతీయుడు సగర్వంగా తలెత్తుకునేలా.. భారత సర్వోన్నత రాజ్యాంగం అమలులోకి వచ్చి.. గణతంత్ర రాజ్యాంగా ఆవిర్భవించిన శుభదినం. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ

మిగతా 3లో



# మున్సిపల్ ఎన్నికలకు జిల్లా

# యంత్రాంగం సన్నద్ధం




- మూడుమున్సిపాలిటీల్లో పోలింగ్ ఏర్పాట్ల ప్రక్రియ
- 68 వార్డులు.. 65,866 మంది ఓటర్లు
- 136 పోలింగ్ కేంద్రాలు.. 665 మంది సిబ్బంది

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25):** పురపాలక సంఘాల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించిన నేపథ్యంలో మేడ్చల్ జిల్లా అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ఈ నెల 27 లేదా 28న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల అధికారులు సిబ్బంది నియామక ప్రక్రియను పూర్తి చేసింది. ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం పోలింగ్ అధికారులు, సిబ్బందికి తొలి దఫా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, నామినేషన్‌ల స్వీకరణ, పోలింగ్ విధులు, ఎన్నికల నిబంధనల అమలు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ల ద్వారా దశలవారీగా అవగాహన కల్పించారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాగానే తదనంతర ప్రక్రియను ప్రారంభించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు

మిగతా 3లో

### 'భూ' కబ్జా కేసులో...

## అలీముద్దీన్‌కు అరెస్ట్ వారెంట్..!

- నిందితుడి కోసం గాలిస్తున్న చేవెళ్ల పోలీసులు



ఘటన స్థలం వద్దవిచారిస్తున్న పోలీసులు (ఫైల్‌ఫోటో)



కంటైనర్‌ను దింపుతన్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 25) : చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని సర్వే నెంబర్ 79లో చేవెళ్లకు చెందిన మహమ్మద్ షఫియోద్దీన్ 2019లో 1.13 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన కొందరి రైతుల వద్ద కొనుగోలు చేశారు. ఈ పొలంలో రాకపోకల సౌలభ్యం కోసం

మిగతా 3లో

### షాద్‌నగర్ మున్సిపాలిటీ

## అభివృద్ధే లక్ష్యం..

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- 6.75కోట్లతో ప్రగతి సంక్షేమ కార్యక్రమాల శంకుస్థాపనలు..

3లో



# కాంగ్రెస్ ఎస్టీసెల్ మాజీ అధ్యక్షుడి కుమారుడికి బికెఆర్ నివాళి

▶▶ కాంగ్రెస్ నాయకులతో కలిసి హరిలాల్‌నాయక్ కుటుంబీకులను ఓదార్చి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేత ▶▶ శ్రీనాథ్‌నాయక్ చిత్రపటం వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి, కాంగ్రెస్ నేతల నివాళి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 25): మాడ్గుల మండలం కూభ్యతాండ గ్రామపంచాయతి పరిధిలోని బావోజీతాండకు చెందిన కాంగ్రెస్ ఎస్టీసెల్ మాజీ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్ కుమారుడు నేనావత్ శ్రీనాథ్‌నాయక్ (26) గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 23న మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులతో కలిసి శ్రీనాథ్‌నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరిలాల్‌నాయక్ కుటుంబీకులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీనాథ్‌నాయక్‌కు నివాళులర్పించినవారిలో బికెఆర్ వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేనావత్ బాలునాయక్,జఠావత్ లాలునాయక్, జఠావత్ శర్మనాయక్, వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు. అదే విధంగా శ్రీనాథ్‌నాయక్ మృతివార్త తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, జఠావత్ లాలునాయక్, కాట్రావత్ సురేష్‌నాయక్, బాషనాయక్ తదితరులతో కలిసి బావోజీతాండకు చేరుకొని శ్రీనాథ్‌నాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించి హరిలాల్‌నాయక్ కుటుంబీకులను ఓదార్చారు. వారి వెంట మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 25) :ఏడు కొండల వాడ వెంకటరమణ గోవిందా.... గోవిందా అనే నమస్మరణతో దేవాలయం మర్మోగింది. ఆదివారం రథసప్తమి సందర్భంగా చేవెళ్ల శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి వారి దేవాలయం రథసప్తమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. దేవాలయంలో స్వామివారు సప్తవాహన సేవలపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. అయితే వెంకటేశ్వర స్వామి వారి ఊరేగింపులో భక్తులు పోటిపడ్డారు. దీంతో గోవిందా నమస్మరణతో దేవాలయం మార్మోగింది. స్వామి వారి రథసప్తమి వేడుకలను తిలకించేందుకు చేవెళ్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈకార్యక్రమంలో దేవాలయం ఫౌండర్ ట్రస్టి దేవుని వామనాచార్యులు, పూజారులు శ్రీపాద్,కన్నా, వైభవ్, శ్రీధర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, భక్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## చౌదరి గూడెం మండల ప్రజలకు జాతీయ ఓటర్ల దినోత్సవం శుభాకాంక్షలు

**- కే. కే. కృష్ణ. ప్రముఖ వ్యాపార వేత్త**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:25): ఆదివారం నాడు ఉదయం కే. కే. కృష్ణ మాట్లా డుతూ మి ఓటు.. ఒక ముద్రమాత్రమే కాదు, ఆ ఓటు ఒక తరం మార్పుచేస్తుంది.. మిరు వేసే ప్రతి ఓటు మన దేశ బావిషత్తు కు వేసే బలమైన పునాది లాంటిది. మనం అందరం ఓటుతో ప్రజాస్వామ్యాన్ని రక్సించుకుందాం. మనం బాధ్యతాయుతంగా మన సత్తా చాటుదాం, ఆశయం: ప్రజాస్వామిక విలువలకు ఆయువు పట్టు, భవిష్యత్, మన భవితను బంగారు మయం చేస్తుందని కృష్ణ అన్నారు. అదే మనకు శక్తివంతమైన ఆయుధం, శక్తి, సామాన్య ప్రజల నుండి ప్రతి ఒక్కరి బాధ్యత గా తీసుకొని మన సత్తా చాటి చెప్పే గొప్ప సాధనం. గల్లినుండీ డిల్లీ దాకా అంటే రాష్ట్ర రాకీయాల్లోనూ దేశ రాజకీయాలలో మనం దేశ పునర్నిర్మాణంలో మనమందరం భాగస్వాము లు అవుదాం తప్పనిసరిగా ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దం అని ప్రముఖ వ్యాపార వేత్త కే కే కృష్ణ పిలుపునిచ్చారు.

## అల్మాస్‌గూడలో శాస్త్ర అల్యూమినియం షోరూమ్ ఘన ప్రారంభం





బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 25):మహేశ్వరం నియోజకవర్గం నాదర్గుల్ డివిజన్ పరిధిలోని అల్మాస్‌గూడలో ఏర్పాటు చేసిన శాస్త్ర అల్యూమినియం షోరూమ్‌ను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నాణ్యమైన ఉత్పత్తులు, విశ్వసనీయ సేవలతో వ్యాపార సంస్థలు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అలాగే శాస్త్ర అల్యూమినియం సంస్థ మరింత విస్తరిస్తూ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు.వ్యాపార సంస్థ నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే, వారి వ్యాపారం విజయవంతంగా సాగాలని, మరింత అభివృద్ధి సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంగపురం చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖంగా ఉండాలి

**ఎలికట్ట గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరణి నర్సింహ**



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 25):గంగపురం చెన్నకేశవ స్వామి ఆశిస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో మెలగాలని, ఆ స్వామి కృప ఎల్లవేళల అందరికి తోడుగా ఉంటుందని ఎలికట్ట గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరణినర్సింహా ఆకాంక్షించారు. ఆదివారం రథసప్తమి సంధర్భంగా జడ్చర్లలోని గంగపురం చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం అని అన్నారు. గ్రామస్థులతో కలిసి స్వామి వారిని దర్శించుకొండం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసీ కావలి శ్రీశైలం, గ్రామ యువ నాయకులు శ్రీశైలం, గ్రామస్థులు సంజీవయ్య, కృష్ణయ్య, యాదయ్య, లక్ష్మయ్య, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## పద్మారంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజా



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:25): మండల పరిధిలోని పద్మా రం లో ఇందిరమ్మ ఇళ్లు కు ఆదివారం నాడు ఉదయం స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు భూమి పూజా చేశారు. గ్రామంలో నీ చెన్నిగారి లక్ష్మి కి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిందని లబ్ధిదారు లక్ష్మి, భారత్ తెలిపారు. అమే మాట్లాడుతూ ఈ రోజు ఉదయం నా ఇంటికి ముగ్గు పోయడం జరిగిందని అమే తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అని ఆమె తెలిపారు.

## స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి అందరూ హాజరు కండి : ఎస్ ఐ. విజయ్




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి: 25): చౌదరి గూడెం లో నీ పోలీస్ స్టేషన్ లో గణతంత్ర దినోత్సవము ఉదయం 7. గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఎస్ ఐ విజయ్ తెలిపారు. సకాలములో మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకులు, అధికారులు హాజరు కావాలని ఎస్ ఐ. విజయ్ కోరారు.

## నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన నిరుడు శేఖర్ ముదిరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 25) దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 130వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని రాష్ట్ర బిజెపి సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జి తో కలిసి రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు శేఖర్ ముదిరాజ్ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు భీమ అర్జున్ రెడ్డి నివాసంలో ఆదివారం వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, బండ్లగూడ జాగిర్ సర్కిల్ బిజెపి అధ్యక్షుడు మహేష్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, నాగభూషణం, నరేష్ యాదవ్, మహాలింగం, పవన్ సాయి, సాయి రెడ్డి, ప్రవీణ్ గౌడ్ , గంగాని అరుణ్, లక్ష్మణ్, ముదిరాజ్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'భూ' కబ్జా కేసులో...

# అలీముద్దీన్‌కు అరెస్ట్ వారెంట్..!

**మొదటిపేజీ తరువాయి...**

ఉత్తర భాగం నుంచి దక్షిణ భాగం వరకు కొంత దూరం వరకు మట్టి రోడ్డు వేశారు. పట్టాదారు మహమ్మద్ షఫియోద్దీన్ ఈ భూమిని అమ్మేందుకు మార్కెట్‌లో పెట్టారు. కేసారం గ్రామానికి చెందిన కాసుల అంజన్ కుమార్‌గౌడ్ 2001 మే 10న ఈభూమిని అగ్రిమెంట్ చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ అలీముద్దీన్ అనే రియల్ వ్యాపారి ఈ భూమిపై కన్ను పడింది. కోట్లు విలువ చేసే ఈ భూమిని ఎలాగైనా ఈ భూమిని కబ్జా చేయాలని చూశాడు. 2021 డిసెంబర్ 22న సాయంత్రం 5 గంటల సమయంలో కొంత మంది దుండగులతో వచ్చి ఖాళీగా ఉన్న పొలంలో ఓ ఇనుప కంటైనర్‌ను అక్రమంగా దింపాడు. విషయాన్ని తెలుసుకున్న అగ్రిమెంట్ దారులు అక్కడికి చేరుకున్నారు. ఈ పొలం మేము చేవెళ్ల వాసి నుంచి అగ్రిమెంట్ చేసుకున్నాము.. నీ వద్ద ఏమైనా డాక్యుమెంట్స్ ఉంటే చూపించాలని ఆగ్రిమెంట్ దారులు పేర్కొన్నారు. ఇవేమి పట్టించుకోకుండా అలీముద్దీన్ అగ్రిమెంట్ దారులను బెదిరింపులకు గురిచేశారు. ఆ సమయంలో ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. విషయం తెలుసుకున్న పట్టాదారు మహమ్మద్ షఫియోద్దీన్ ఘటన స్థలానికి చేరుకుని విషయాన్ని తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పట్టాదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు కేసుకుని విచారణ చేపట్టారు. నిందితుడు మహమ్మద్ అలీముద్దీన్‌పై (ఎఫ్ఐఆర్ నెంబర్ 608/2021) కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీటు (సిసినెం.193/2022) దాఖలు చేశారు. ఈ కేసులో మహమ్మద్ అలీముద్దీన్ తప్పించు తిరుగుతున్నట్లు తెలుస్తోంది. కేసు విచారణకు సంబంధించి చేవెళ్ల కోర్టులో హాజరు కాకపోవడంతో చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జి ఈనెల 22న (ఎన్.బి.డబ్ల్యు) నాన్‌బేలేబుల్ వారెంట్ జారీ చేశారు. పోలీసులు నిందితుడు మహమ్మద్ అలీముద్దీన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఈ కేసు విషయంలో పట్టాదారు మహమ్మద్ షఫియోద్దీన్ తనకు అలీముద్దీన్‌తో ప్రాణహాని ఉందని 2022 ఫిబ్రవరి 11న సైబరాబాద్ కమిషనర్‌లో ఫిర్యాదు చేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం

**మొదటిపేజీ తరువాయి...**

అధికారులు తెలిపారు.

**665 మంది సిబ్బందితో ఎన్నికల నిర్వహణ:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మూడు చింతలపల్లి, ఎల్లంపేట్, అలియాబాద్ మున్సిపాలిటీల్లో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను ఖరారు చేశారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు 665 మంది పోలింగ్ సిబ్బందిని నియమించగా, అదనంగా 20 శాతం మంది అధికారులను రిజర్వ్‌లో ఉంచారు.

**మున్సిపాలిటీ వారీగా పోలింగ్ ఏర్పాట్లు:**

★ 1.మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో 24 వార్డులు ఉండగా 22,831 మంది ఓటర్లు ఉన్నారు. ఇందుకోసం 48 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 232 మంది ఎన్నికల సిబ్బందిని నియమించారు.

★ 2.అలియాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా 20,454 మంది ఓటర్లు ఉన్నారు. వీరి కోసం 40 పోలింగ్ కేంద్రాలను గుర్తించి 201 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు.

★ 3.ఎల్లంపేట్ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉండగా 22,581 మంది ఓటర్లు ఉన్నారు. ఇందుకోసం 48 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 232 మంది ఎన్నికల సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నారు.




**నామినేషన్ల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు:**

జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో కలిపి మొత్తం 68 వార్డులు ఉండగా, ప్రతి మూడు వార్డులకు ఒక నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులు నామినేషన్ పత్రాల స్వీకరణ, పరిశీలన బాధ్యతలు నిర్వహించనున్నారు. మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్, మోడల్ కోడ్ అమలు, వ్యయ పరిశీలన, సహాయకేంద్రాల ఏర్పాటు, ఫిర్యాదుల పరిష్కారం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రవాణా, శిక్షణ, మెటీరియల్ మేనేజ్‌మెంట్, మీడియా కమ్యూనికేషన్, నివేదికల తయారీ వంటి విభాగాలకు నోడల్ అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించారు. **సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి:** సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపునకు సంబంధించి పోలీస్ అధికారులతో సమన్వయం కొనసాగుతోంది. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి...**

వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేటి ఉదయం జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టరేట్ ముస్తాబైంది. సోమవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఉదయం 9.05 గంటలకు జిల్లా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగిస్తారు. ఉదయం 9.20 గంటలకు విద్యార్థుల విన్యాసాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు ఉత్తమ సేవ సర్టిఫికెట్లను అందజేస్తారు. 10.40 గంటలకు చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ, ఉదయం 10.50 గంటలకు శకటాల ప్రదర్శన ఉదయం 11.10 గంటలకు స్టాళ్ల సందర్శన, ఉదయం 11.30 గంటలకు వందన సమర్పణతో కార్యక్రమం ముగియనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

# షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం..



- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- 6.75కోట్లతో ప్రగతి సంక్షేమ కార్యక్రమాల శంకుస్థాపనలు..

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 25):షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధే తమ లక్ష్యం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం పట్ట ణంలోని పలు వార్డులో 6.75కోట్లతో సీసీరోడ్లు, అంతర్గత మురుగు కాలువలు వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఆపేదే లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీలను, పల్లెలను ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరంగా కృషి చేస్తానని ఇప్పటికే రెండేళ్ల కాలంలో అనేక అభివృద్ధి నిధులను తెచ్చి ప్రగతి సంక్షేమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని నిధులు తీసుకొస్తానని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని, ప్రగతికి సహకరించే వారికి ఓటు వే సి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**PUBLIC NOTICE**

That, undersigned advocate has issued the public notice on behalf my clients 1) Dnyaneshwar Sopanrao Jadhav, 2) Jayesh Ravindra Chakkarwar, 3)Kiran Dattatrya Deshmukh, 4)Subhash Nagorao Kalyan, 5) Sunanda Raju Gandigude, 6) Dr. Shivaji Gangadhar Swami & 7) Vishvajeet Naik.

That, my clients i.e. 1) Dnyaneshwar Sopanrao Jadhav, 2) Jayesh Ravindra Chakkarwar, 3)Kiran Dattatrya Deshmukh, 4)Subhash Nagorao Kalyan, 5) Sunanda Raju Gandigude, 6) Dr. Shivaji Gangadhar Swami & 7) Vishvajeet Naik has to be purchase the property i.e. Plot No. 156 & 157 jointly adm. 439 sq.yds. & Plot No. 158 & 173 jointly adm. 515 sq.yds. out of Survey No. 94 & 95 s/a Annojiguda Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, Under Pocharam Municipality now in Greater Hyderabad Municipal Corporation. The said property is going to be purchased from Nalamada Sudarshan Reddy & N. Sudheer Reddy

And accordingly agreement to sale executed between them in respect of above property.

Therefore my client calling the objection regarding the above mentioned property, if anybody having any objection, any interest on the said property the same may raise objection within the 7 days undersigned advocate in writing. If nobody raise the objection within stipulated period my client will purchase the said property in its favour.

// Through Publisher //

Sd/- **ANIL V. NANDEDKAR,** Advocate
**DNYANESHWAR SOPANRAO JADHAV** & Othrs.
New Mondha, Nanded
**Mob. 9822535835.**

ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిడిలకు లొంగకుండా...

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి











రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 25) : ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిడిలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఓటరు దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ మనమందరం భారతీయులమన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 25 జనవరి 1950 నాటు భారత రాజ్యాంగంలో 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. దీని గుర్తుగా 2011 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. తర్వాత ఓటు హక్కు వయస్సును 18 సంవత్సరాలకు సవరించి అమలు చేయడం జరిగిందన్నారు. ఏ దేశంలో లేని విధంగా భారత రాజ్యాంగం మన దేశంలో పౌరులకు స్వేచ్ఛను స్వాంత్ర్యాన్ని కల్పించినట్లు చెప్పారు. ఏ ఎన్నికలైనా ఓటు ప్రధాన పాత్ర పోషించనున్నట్లు చెప్పారు. పౌరులందరి తమకు నచ్చిన, సమాజానికి మేలు చేసే వ్యక్తులను ఎన్నుకోవడానికి ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ఇతరకులకు తెలిపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిని ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువత బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్‌లు కృష్ణారెడ్డి, చౌదరి మధుసూధన్‌రావు, ఎం. సత్తయ్యగౌడ్, పి. ప్రతాప్‌రెడ్డిలను కలెక్టర్ సన్మానించారు. ప్రజాస్వామ్యంలో ఓటర్ల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన విదార్థులకు, ఎన్నికల్లో పనిచేసిన కె. సౌమ్య, భాస్కర్, దేవదాస్, నాగరాజు, అశోక్, రాజశేఖర్, ఎన్. నరేశ్, వెంకటయ్య, బీఎల్‌వోలకు అవార్డులను అందజేశార. యువ ఓటర్లుగా నమోదు చేసుకున్న శివరాం, ఎడ్ల మహేష్, శ్యాంప్రసాద్, వడియాల వరుణ్‌లకు ఓటరు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు క లెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్వో సంగీత, డీఆర్‌డీఏ పీడి శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 25) ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని మున్సిపల్ కమిషనర్ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆదివారం 16వ జాతీయ ఓటర్ దినోత్సవం ను పురస్కరించుకొని మున్సిపల్ సిబ్బంది,మహిళా సంఘాలు ,ఖీఖ లతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఓటు హక్కు ద్వారా తమకు నచ్చిన వ్యక్తిని చట్టసభలకు ఎన్నుకుంటారని ఆయన చెప్పారు. ఓటు ద్వారా పౌరులు దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని,ఇంతటి ప్రాముఖ్యత వున్న ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించడం ముఖ్యం అని చెప్పారు.రాజ్యాంగ సూత్రాలను కచ్చితంగా అమలు చేస్తూ న్యాయాధికారాలు చెలాయించే స్వయం ప్రతిపత్తి ఉన్న రాజ్యాంగబద్ధ సంస్థతో నే ఇది సాధ్యమవుతుందని అలా మన దేశంలో ఏర్పాటైందే భారత ఎన్నికల కమిషన్ అని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.దీని స్థాపనకు గుర్తుగా ఏటా జనవరి 25న దేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారని ఆయన వివరించారు.ఎన్నికల సమయంలో ఓటర్ల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, ఈరోజు ముఖ్య ఉద్దేశమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అధైర్య పడవద్దు వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై పోరాటం చేయాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- అన్నోజిగూడ గ్రామ అధ్యక్షుడుగా అందుగుల ప్రభుదాస్



కందుకూరు,మేజర్‌న్యూస్(జనవరి 25): నాయకులు, కార్యకర్తలు అధైర్యపడవద్దు వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండలం అన్నోజిగూడ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా అందుగుల ప్రభుదాస్‌ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాకి దశ రథ ముదిరాజ్ ఆధ్వర్యంలో సబితారెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో నియామకపత్రం అందించారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలో వస్తుందని, పార్టీని విడిచి ఎవరు వెల్లవద్దని సూచించారు. వచ్చే రెండేళ్లలో 3 వ సారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తూ పోరాటం చేయాలని సూచించారు. వచ్చే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలలో ఏకతాటిపై నిబడి అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గౌర్రెంకల రామకృష్ణ,సురేష్ నాయక్, ఎడ్ల కృష్ణ,జక్కుల మహేందర్, పుచ్చుల మహేందర్,అయిల్ల మహిపాల్ గౌడ్,అందుగుల ఆంజనేయులు, శ్రీనివాస్, భీమ్,నందీశ్వర్,దేవేందర్,రవి,సదానందం, ఎడ్ల శివ,పార్టీ నాయకులు, కార్యర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మణికొండలో రథసప్తమి వేడుకలు






మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః రథసప్తమి సందర్భంగా ఆదివారం మణికొండ లోని పంచవటి కాలనీ కమ్యూనిటీ హాల్ నందు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భావన ఋషి, భద్రావతిల కళ్యాణోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ.ఏ.ఎస్ పదవి విరమణ పొందిన డాక్టర్ చిరంజీవి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించగా సంఘం అధ్యక్షులు నాగుల రవికుమార్, ఉపాధ్యక్షులు పగిడిమర్రి సత్యమూర్తి, ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి యాదగిరి, కోశాధికారి పుప్పాలబాలరత్నం, కార్యనిర్వాహక కార్యద ర్శులు బంగారు బాట, కటకం రాజా, సిరిమెళ్ల రాజశేఖర్ మరియు రాపోలు జ్ఞానేశ్వర్, సలహాదారుడు కంచె శ్రీనివాసులు, కమిటీ సభ్యులు వైట్ల సత్యనారయణ తెరల రవీందర్, రచ్చా జగదీష్, బోడా ప్రసాద్‌రావు,వేముల సురేందర్, వనం ఆంజనేయులు, మూశం యాదగిరి, స్థానిక బిఆర్ఎస్ నాయకుడు అందె లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# శివ పురి కాలనీ అధ్యక్షుడిగా మధు ఓర్సు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః మణికొండ లోని శివపురి కాలనీలోని కాలనీ వాసులందరు క లిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శివపురి కాలనీ అధ్యక్షుడిగా మధు ఓర్సు, జనరల్ సెక్రటరీగా నాగిరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కార్యవర్గాన్ని మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్‌రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివపురి కాలనీ మాజీ అధ్యక్షులు దేవేందర్ సాగర్, మాజీ సర్పంచ్ వై. నరే ష్, మాజీ కో అప్షన్ నెంబర్ జోన్నాడ సిద్దప్ప, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ బాల్‌రెడ్డి, అశోక్, శ్రీనివాస్, రాజ్‌నాథ్, రవికాంత్‌రెడ్డి, రమణ, సత్యనారాయణ, శివపురి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన సర్పంచ్

## హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 25) : మండలంలోని చీదేడ్ గ్రామంలో గత రెండు రోజులుగా డ్రైనేజీ లీకేజీ అయ్యి మురుగు నీరు గ్రామ ప్రధాన దారిపై ప్రవహిస్తుండటంతో గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. దీంతో సమస్యను గ్రామస్థులు సర్పంచ్ మహేశ్వరి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన సర్పంచ్ పాలకవర్గ సభ్యుల సహకారంతో ఆదివారం డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామంలో పరిశుభ్రత, ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణయ్య, వార్డు సభ్యులు గిన్నె మహేందర్, భాస్కర్, రాజు, నాయకులు శేఖర్ రెడ్డి, యాదయ్య, అనిల్, మహేష్, తదితరులు ఉన్నారు.

## 6వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 25):** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు వెంకటపూర్ తాండాలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మున్సిపల్ కమీషనర్ విక్రంసింహారెడ్డి ఆదేశాల మేరకు వార్డు ఆఫీసర్ రాజశేఖర్, ఆర్‌పి ఉషాలక్ష్మిలు కలిసి వార్డు మహిళలకు చీరలను అందజేశారు. ఆదివారం మొత్తం 180 చీరలను పంపిణీ చేయడం జరిగిందని మిగితా వారికి కూడా నేడు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వార్డులో అర్హులైన ప్రతి ఒక్క మహిళలకు చీరలను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన దేవనూర్ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు



**యాలాల మేజర్ న్యూస్:(జనవరి 25)** మండలం పరిధిలోని దేవనూర్ గ్రామానికి చెందిన దండు.బాలప్ప అనారోగ్య కారణాలతో మృతి చెందగా,విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, తనవంతు సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ,కుటుంబ పెద్దను కోల్పోయిన బాధ తీరనిదని,ఇలాంటి సమయంలో గ్రామ పాలకులుగా బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పారు.సర్పంచ్ చూపిన మానవత్వానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, బొడ్క.మల్లేశం,గుడ్ల, చంద్రయ్య, మెట్లికృష్ణ, మెట్లి సూర్యప్రకాష్,నరేష్, ఆశప్ప, మొగులు, నర్సిములు తదితరులున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 25):** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఎడమ లక్ష్మీ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కేబులు శ్రీనివాస్ గౌడ్ రూ.5 వేలు, క్యాసారం శ్రీనివాస్ చారి (డాన్) రూ.4 వేలు విరాళంగా అందించారు. వీరితో పాటు గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు తమకు తోచిన విధంగా అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తామని, భవిష్యత్తులోనూ అన్ని విధాలా ఆదుకుంటామని లక్ష్మాపూర్ గ్రామస్తులు భరోసా ఇచ్చారు.

# గ్రామ సమస్యలు తెలుసుకుని పరిష్కారించడమే నా కర్తవ్యం

- రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి,కోల్కొంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ
- గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని నోట్ చేసుకున్న సర్పంచ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 25):** గ్రామ సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కారించడమే తన కర్తవ్యమని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి,కోల్కొంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ అన్నారు.



ఆదివారం ఆమె వికారాబాద్ జిల్లా మొమిన్‌పేట మండలం కోల్కొంద గ్రామంలో ప్రతి ఇంటి గడప గడపకు వెళ్లి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుని నోట్ చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తమ గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి వస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.తన గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె పేర్కొన్నారు.కావున గ్రామంలోని ప్రజలు ఎలాంటి సమస్యలున్న తక్షణమే తనకు తెలపాలని,సమస్యలు తెలిసిన వెంటనే పరిష్కరం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు గందె శంకర్,గందె నాగమణి ,మోముల బిచ్చప్ప,తప్ప కాసిం, వడ్డ విశ్వనాథం, బర్ల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు కలెక్టరేట్‌లో ఏర్పాట్లు సిద్ధం

- ఉదయం 9 గంటలకు పతాకావిష్కరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పతాకావిష్కరణ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అనుగుణంగా జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం, పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు సజావుగా జరిగేలా విభాగాల వారీగా బాధ్యతలు కేటాయించారు. కలెక్టరేట్ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.ప్రజలు, అతిథులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.




## ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**తహసీల్దార్ వెంకటస్వామి**



యాలాల మేజర్ న్యూస్:(జనవరి 25) జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది,వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటరు నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తూ, పారదర్శక ఎన్నికలకు సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు

- కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి
- పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజి డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్
- వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ. 1,00,116 విరాళం అందజేత



**మేడిపల్లి మేజర్ న్యూస్ జనవరి 25:** దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ అన్నారు.నగర పరిధిలోని పి అండ్ టి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కుర్ర శివ కుమార్ గౌడ్ రూ.1,00,116/ లను ఆలయ చైర్మన్ తూంకట్ల శ్రీదర్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో దేవాలయాలు నిర్మించుకోవడం వలన భవిష్యత్తు తరాలకు సంస్కృతి,సాంప్రదాయాలు నేర్పడంతో పాటు దైవారాధాన తో భక్తి మార్గం కలిగిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్,దేవాలయ కమిటి సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మిచెన్నకేశవస్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

మాడ్గులలో లక్ష్మిచెన్నకేశవస్వామి కళ్యాణోత్సవం అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి, వివిధ పార్టీల నేతలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 25):లక్ష్మిచెన్నకేశవస్వామి అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక భావాలు, దైవచింతనలు పెరిగినప్పుడే సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లివిరుస్తాయని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలకేంద్రంలోని లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయంలో ఆదివారం రథసప్తమిని పురస్కరించుకొని ఆలయకమిటి ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నేతలు, భక్తులతో కలిసి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కళ్యాణోత్సవ అనంతరం లక్ష్మిచెన్నకేశవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మిచెన్నకేశవస్వామి దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా తొలిసారిగా ఆలయానికి విచ్చేసిన సుంకిరెడ్డిని ఉత్సవ నిర్వాహకులు, ఆలయకమిటి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముదెంటి రజితదేవయ్యగౌడ్, వార్డుసభ్యులు మద్దెల గణేష్, దార అనూష విష్ణు , మొగిల్ల కృష్ణ , ఎర్కలి కాటం గౌడ్, ఎమ్మె శివలీల శేఖర్, నూనె పర్వతాలు, బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు, మండల మాజీ అధ్యక్షులు కోట్ల వెంకటేష్, ఐక్యత ఫౌండేషన్ జైపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు చిక్కుడు జంగయ్య , దార రాములు, మద్దెల యాదయ్య, ఏనుక లక్ష్మణ్ , చిక్కుడు శ్రీశైలం, చిక్కుడు కృష్ణయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో సోదర భావం పెంపొందించుకోవాలి

▶▶ సీఐ వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాజు గొల్లూరి

▶▶ తూప్రాఖుర్దు ప్రిమియర్ లీగ్ సీజన్-8 క్రికెట్ సందడి



మహేశ్వరం, మేజర్‌న్యూస్( జనవరి 25): క్రీడలతో సోదరభావం పెంపొందించుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు, సర్పంచ్ రాజు గొల్లూరి తెలిపారు. మండలంలోని తూప్రాఖుర్దులో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-8 ను సీఐ, సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువతలో క్రీడల ఉత్సాహన్ని పెంచడమే కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. యువకులు క్రీడలను ఐకమత్యంతో క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలని సర్పంచ్,సీఐ సూచించారు. ఆటలలో గెలుపోటములు సహజమని గ్రామీణ ప్రాంతంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజశేఖర్,వార్డు సభ్యులు రమేష్, ఎం.శ్రీకాంత్,శ్రీనివాస్, శ్రీకాంత్, గ్రామపెద్దలు ఎం.సతీష్, మల్లేష్,మురళి, ఎం.రమేష్,ఆర్గనైజర్లు రాఘవేందర్, సందీప్,రఘుపతి, మల్లేష్ పవ న్,భరత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

▶▶ ఈ నెల 29న నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం ▶▶ క్రీడల నిర్వహణ కరపత్రం విడుదల చేసిన నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 25) : మండలం లోని ఆరుట్ల గ్రామంలో ఈ నెల 29నుంచి జరిగే వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి తెలిపారు. టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై చెడు అలవాట్లను అలవర్చుకుంటున్నారని, అలాంటి యువతను చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడల వైపు మళ్లించాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసి వారిని ఉన్నత శిఖరాల్లో నిలబెట్టడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రికెట్ ట్రోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సలాం, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు పరమేష్, చీమర్ల గణేష్, మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు నూకం బాల్‌రాజు, చిందం శ్రీశైలం, గుడిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, అంతటి రాజు గౌడ్, వెదిరే రమణారెడ్డి, చెరుకు నర్సింహ, కంబాలపల్లి బుగ్గరాములు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పీసీసీ మహేష్ గౌడ్ వాఖ్యలు హస్యాస్పదం

★తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 25): తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో వస్తానంటే నేను వద్దాను అంటూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జాగృతి రంగారెడ్డి అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం ప్రతిక ప్రకటనలో కప్పాటి తెలుపుతూ...అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలు చేయలేక రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించలేక కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుండి దృష్టి మళ్లించడానికి ఇటువంటి అసత్య ప్రచారాలకు తెరలేపారని ఆయన విమర్శించారు.తెలంగాణలో జాగృతి త్వరలో రాజకీయ పార్టీగా అవతరించబోతున్న తరుణంలో ఆ సంస్థకు వస్తున్న ప్రజాదరణను చూసి భయపడి మహేష్‌గౌడ్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.సొంత పార్టీని చక్కదిద్దుకోలేక నాయకత్వం సమన్వయం చేయలేక సతమవుతున్న పీసీసీ అధ్యక్షుడు ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను గమనించాలని హితవు పలికారు. రాజకీయాలు మాని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని సూచించాఉ. కాంగ్రెస్ పార్టీ ఉనికి కోసమే లేనిపోని అబద్దాలు ప్రచారం చేస్తుందని, ఇలాంటి చౌకబారు విమర్శిలను తెలంగాణ ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.తెలంగాణ జాగృతికి ఉన్న నైతిక బలాన్ని దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదని ఇకనైనా అర్ధరహితమైన వ్యాఖ్యలు మానుకోవాలని కప్పాటి హెచ్చరించారు.

# చేవెళ్ల మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

## -14వ వార్డులో జోరుగా ప్రచారం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 25) : చేవెళ్ల మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ మాజీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్న మద్దెల శ్రీనివాస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంట్, సన్నబియ్యం, ఉచిత బస్సు, రూ.500 గ్యాస్ తదితర ఇతర పథకాలతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలకు మరిన్ని పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, దేవర కృష్ణారెడ్డి, మద్దెల చింటూ, మద్దెల జంగయ్య, లక్ష్మారెడ్డి, నరేందర్‌రెడ్డి, గజ్జల యాదయ్య, మహిళలు తదితరులు ఉన్నారు.

# కౌన్సిలర్‌కు నివాళులర్పించిన ఆచారి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 25)

హైదరాబాద్ కర్మన్ ఘాట్ బిజెపి కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి ఆదివారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, నాయకులు మృతుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల లో పాల్గొన్న ఆచారి మృతుని పాడే మోశారు. అంత్యక్రియల లో కల్వకుర్తి నియోజకవర్గ బిజెపి నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 25) : చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వెంక న్నగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులకు వార్డు సభ్యులు దన్నారం రాములమ్మ రెండు జతల స్పోర్ట్స్ దుస్తులను ఆదివారం అంద జేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం -చేవెళ్ల మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 25) : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం ముందు ఓటు హక్కు విలువపై అవగాహన కోసం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని పురవీధుల గుండా ర్యాలీ తీశారు. ఇంద్రారెడ్డి కూడలిలో మానవహారం నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లను సన్మానించారు.

## జుంటుపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్థమాల శివదీక్ష మలధారణ చేసిన శివస్వాములు





**యాలాల మేజర్ న్యూస్: (జనవరి 25)** శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దగ్గర శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివభక్తులు అర్థమాల శివదీక్షను రాజు స్వామి జంగం బిచ్చయ్య స్వామి ఆధ్వర్యంలో అక్కంపల్లి గ్రామనికి చెందిన భక్తిశ్రద్ధలతో స్వీకరిం చారు. ఈ సందర్భంగా శివస్వాములు మలధారణ చేసి,నియమ నిష్ఠలతో దీక్ష ప్రారంభించారు. శివనామస్మరణ, ఉపవాసాలు, పూజలు,అభిషేకాలు నిర్వహిస్తూ శివస్వాములు పరమేశ్వరుని అనుగ్రహం కోసం ప్రార్థనలు చేశారు. అర్థమాల దీక్షతో మనస్సు పవిత్రమవుతుందని,శివభక్తి ద్వారా ఆధ్యాత్మిక శాంతి లభిస్తుందని శివస్వాములు తెలిపారు. శివాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శివస్వాములకు ఆశీర్వాదాలు అందించారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు





**దౌల్తాబాద్ మేజర్ న్యూస్:** మండలంలోని ఇండాపూర్ గ్రామంలో అల్లరయప్ప దేవాలయం అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పట్టణం. గణేశ స్తోత్రం. సూర్యాష్టకం భక్తిశ్రద్ధలతో ఓంకారంతో సమూహంగా హనుమాన్ చాలీసా పఠానం చేసి దేవాలయాన్ని ఆధ్యాత్మికంగా చేశారు. అదేవిదంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ సందర్బంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంస్కృతి సంప్రదాయాలతో లక్షణంగా దేవాలయాన్ని నిర్వాకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వెంకటయ్య. వెంకట్రావు. మాజీ సర్పంచ్ సంతోష్. విష్ణు. మాజీ జడ్పీటీసీ పకిరప్ప. మాజీ సర్పంచ్ నర్సింలు. రొయ్యల బాల్ రాజ్. రమేష్. కుమార్. వార్డ్ సభ్యులు. మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసిలు. పూజారి లు మాధవాచారి. గోవింద చారి. ఆనందచారి. మద్దేస చారి. తమ్మాలి ప్రవీణ్. గ్రామ ప్రజలు. వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో తాగునీటి బోరు

- తీరిన డబిల్‌పూర్ గ్రామ ప్రజల నీటి సమస్య



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 25):** సొంత గ్రామానికి ఏదో ఒక సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న నాయకుడు ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామ నివాసి, ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి గ్రామంలో ఏర్పడిన తాగునీటి కొరతను తీర్చేందుకు సొంత నిధులతో బోరు వేయించి, మోటర్ ఏర్పాటు చేయించారు. గ్రామ ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే స్పందించిన విఘ్నేశ్వర్ రెడ్డి, గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన తాగునీటి బోరు ఏర్పాటు చేసి గ్రామస్తులకు అప్పగించారు. ఈ బోరు ద్వారా గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రానికి కూడా తాగునీరు అందుబాటులోకి వచ్చింది. గ్రామ ప్రజల సమస్యను తన సొంత సమస్యగా భావించి తక్షణమే పరిష్కారం చూపిన ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. నీటి కొరత నుంచి విముక్తి కలిగినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవా దృక్పథం కలిగిన నాయకత్వం గ్రామానికి ఆదర్శమని పేర్కొన్నారు.

# దశదినకర్మకు హాజరైన సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

- జూపల్లి సత్యనారాయణకు నివాళులు

శామీర్పేట్, మేజర్ న్యూస్ (జనవరి 25): శామీర్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి సత్యనారాయణ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా, వారి దశదిన కర్మ కార్యక్రమం శనివారం కుటుంబ సభ్యులు ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ హాజరై, సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జూపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శామీర్పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైఎస్ గౌడ్, ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, బాలరాజ్, రవీందర్ రెడ్డి, కుమార్ యాదవ్,



చిన్న రమేష్, బాలరాజ్ గౌడ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ కమిటీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అనుబంధ సంస్థల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కాంగ్రెస్ గూటికి పలువురు బీఆర్ఎస్ నాయకులు

- కండువా కప్పి ఆహ్వానించిన ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 25):** మూడు చింతపల్లి మున్సిపాలిటీ నాలుగో వార్డ్ పరిధిలోని లక్ష్మాపూర్ తాండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ చెందిన నాయకులు ధీరావత్ అశోక్, ఉగ్లావత్ బాలు, లేకవత్ వెంకటేశం, లేకవత్ చందన్ తో పాటు 10మంది బీఆర్ఎస్ నాయకులు ఆదివారంమూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులమై పార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికల గోపి ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, నాయకులు వంగా లక్ష్మా రెడ్డి, జెర్రి పోతుల నర్సిములు, గుర్రం బస్వా రెడ్డి,రత్నాల మహేష్, జయల పాండు, బందెల యాదగిరి, ఎల్లగోని సంతోష్ గౌడ్,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు శక్తివంతమైనది

తహసీల్దార్ రాంబాబు




**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 25):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధంగా అత్యంత శక్తివంతమైనదని తహసీల్దార్ రాంబాబు అన్నారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది, స్థానిక యువతతో నిర్భయంగా, కుల మత వర్గాలకతీతంగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో ఓటు వేస్తామని ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ రాంబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. యువతీ, యువకులు ఓటు విలువను గుర్తించాలని సూచించారు. ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# గీతకార్మికుల పొట్టకొడుతున్న బడా రైతులు

**ఎకరం పొలంలో ఈత చెట్ల తొలగింపు ▶▶ కేసు నమోదు ఎక్సైజ్ సి.ఐ ▶▶ న్యాయం చేయకుంటే ధర్నా**

మర్పల్లి మేజర్‌న్యూస్ ('జనవరి25)
ఈత చెట్లను నమ్ముకుని గీత గీసీ కల్లు తీసి జీవనోపాది కల్పించుకున్నుటున్న గీత కార్మికుల పొట్ట కొడుతూ కొందరు భూస్వాములు పొలం కొనుగోలు చేసి ఈత చెట్లను ఏలాంటి అనుమతి పొందకుండానే రాత్రికి రాత్రి జేసిబిలతో తొలగించడంపై పలువురు మండల గీతా కార్మికులు ఆగ్రహం వ్యక్త ం చేస్తున్నారు. మర్పల్లి మండల పరిధిలోని సర్వే నెంబర్134పార్ట్ లోని ఒక ఎకరం పొలంలోని ఈత చెట్లను సుమారు 30 వరకు రాత్రీకి రాత్రి జేసిభిలతో తొలగించడం పై పలువురు మండల గీత కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
నగరానికి చెందిన ఓ భూస్వామిరైపాకు పద్మావతి అనే రైతు ఈత చెట్లను తొల గించడం పై పలువురు గీతా కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈతచెట్లను తొలగించిన భూస్వామి పై తగు చర్య తీసుకోని పక్షంలో మండ లం లేదా జిల్లా వ్యప్తం గా ధర్నా చేస్తామనీ వారు వ్యక్తం చేస్తున్నారు.కేసునమోదు చేస్తా ఏక్షైజ్ సిఐ సాహాదేవ్;ఏలాంటి అనుమతి లేకుండా ఈత చెట్లను తొలగించిన భూస్వామి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామనీ మోమిన్‌పెట్ ఎక్షైజ్ సిఐ సాహాదేవ్ హామి ఇచ్చారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

★18 ఏళ్లు పూర్తైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : జిల్లా రెవెన్యూ అధికారి మంగిలాల్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 25)ఃప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని , 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా రెవెన్యు అధికారి మంగిలాల్ అన్నారు.ఆదివారము వికారాబాద్ జిల్లా కల్లెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో 16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురష్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, ఓటర్ల అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహనా కలిగించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన ఎనిమిది మందికి ఓటు హక్కు కలిపిస్తూ ఎపిక్ కార్డ్స్ పంపిణి చేశారు. ప్రజాస్వామ్యములో 85 సంవత్సరాల నుండి ఓటు హక్కు వినియోగించుకున్న ఐదు మంది సీనియర్ సిటిజన్స్ కు ఈ సందర్భంగా శాలువా లతో సన్మానం చేశారు. ఓటరు అవగాహనా కార్యక్రమాలలో గెలుపొందిన వారికీ సర్టిఫికేట్ లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా స్వీప్ అధికారి సత్తార్ , తహసిల్దార్ లక్ష్మినారాయణ, జిల్లా వైద్యాధికారి స్వర్ణ కుమారి, జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ అలీ , సిబ్బంది ,వెంకటేష్ ,అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీని వీడి భారీగా బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 25) బండ్లగూడ జాగిర్ సర్కిల్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రోజురోజు బలహీనపడుతుంది. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది కీలకమైన నాయకులు పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరుతున్నారు. ఏ ప్రాంతంలోనైనా అధికారంలో ఉన్న పార్టీలోకి చేరడం చూశాం కానీ! రాజేంద్రనగర్ నియోజకవర్గంలో దీనికి భిన్నంగా అధికార పార్టీని వీడి ప్రతిపక్షంలోకి చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ మారడానికి ముఖ్య కారణాలు ఎన్నో ఉన్నాయి.. ముఖ్యంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను పట్టించుకునే పెద్దదిక్కు లేకపోవడం ఒక కారణమైతే. రానున్న ఎన్నికల్లో తమకు టికెట్టు దక్కుతుందో లేదో అని సందేహంతో మరికొంతమంది పార్టీని వీడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఇలా అధికారంలో ఉన్న పార్టీ బలహీన పడడం మంచిది కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీకి చెందిన పెద్ద నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం పై దృష్టి సారించకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గడ్డు కాలమేనని హెచ్చరిస్తున్నారు. ఆదివారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో పార్టీ మారిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి రాజేష్ ఆయనతోపాటు కార్తీక్, గణేష్, జుట్ల నవీన్ కుమార్, వంశీ, నవీన్ కుమార్,యశ్వంత్, చందు యాదవ్,అభి గౌడ్, సాయి, ప్రశాంత్, మనోహర్, సన్నీ, విజయకుమార్, నాగళ్ళ గోపి,యాకరి కార్తీక్, ఎండి షకిల్ , వై ప్రవీణ్,శశాంక్, ఆదిత్య, భాను, ప్రకాష్,శ్రీకాంత్, శ్రీనాథ్, చంద్రవర్ధన్, ప్రణయ్ లు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మెన్ స్వామి గౌడ్ బండ్లగూడ జాగిర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోల్ల నాగరాజ్, మాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, గంగాని అరుణ్ కుమార్, గాజుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 25):16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఆర్డీవో కె.జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఆర్డీవో కార్యాలయం నుండి మండల కేంద్రంలో భారీ నిర్వహించి ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ఓటు వజ్రాయుధం...అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవసర మన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకున్న విలువ ఎంతో విలువైందన్నారు. అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.ఓటు హక్కును నిజాయితీగా విని యోగిం చుకోవాలని...ఓటు హక్కు మన జన్మహక్కు అని తెలియజేశారు. కార్య క్రమంలో కందుకూరు, మహేశ్వరం,సరూర్‌నగర్, బాలాపూర్ తాహసీల్దార్‌లు గోపాల్, అప్పల నాయుడు,వేణుగోపాల్,ఇందిర,సరూర్‌నగర్ మున్సిపల్ సర్కిల్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస్,డీటీలు తాజుద్దీన్, శేఖర్,బీఎల్‌వోలు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.




## రాజ్యాంగ ఆశయాల అమలే నిజమైన గణతంత్రం

▶▶ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ▶▶ జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపకల్పన చేసి అమలు చేసిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులను ప్రతి పౌరుడు గౌరవిస్తూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ప్రజలు ఐక్యతతో ముందుకు సాగుతూ, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని సద్వినియోగం చేసుకుని జిల్లా సమగ్రాభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## శివపురి కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః మనికొండ డివిజన్‌లోని శివపురి కాలనీ కొత్త కార్యవర్గాన్ని మాజీ సర్పంచ్ యాలల నరేష్ ఆద్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులుగా యు. మధు, ఉపాధ్యక్షులు కె. సావిత్రి, శివగంగా, ఈ. రమణయ్య, జనరల్ కారదర్శి డి. నాగిరెడ్డి, జాయింట్ సెక్రటరీ పి. సత్యనారాయణ, కోశాధికారి ప్రవీణ్‌కుమార్, యూత్ ప్రసిడెంట్ నరేష్‌యాదవ్, ఆర్గనైజర్ సెక్రటరీ వెంకటేశ్, రాజు సాగర్‌లని ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సంఘటితంగా పోరాడాలి



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః మణికొండలోని ఆర్యవైశ్య సంఘాలు రంగారెడ్డి జిల్లా అద్యక్షులు బొడ్డు శ్రీధర్ ఆద్వర్యంలో ఆదివారం వాసవి మాత ఆలయం నిర్మాణం కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే వారంలో అందరు వెల్లి గండిపేట మండల్ ఎమ్ఆర్ఓ, ఆర్‌డిఓ మరియు జిల్లా కలెక్టర్‌ని కలిసి గుడి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని నిర్ణయించడం జరిగింది. అనంతరం కొత్తగా గండిపేట మండల్ ఆర్యవైశ్య మహసభ అధ్యక్షుడిగా ఎన్నుకొబడిన ప్రభాకర్‌ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యదర్శి కాచం నాగరాజు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సాయిరాం, పుప్పాలగూడ శాఖ అధ్యక్షులు ధరమ్ వేణుమాధవ్, మణికొండ మహిళా విభాగం కార్యదర్శి మహలక్ష్మీ, కోశాధికారి దేవి ప్రియా, ప్రణీత్, శ్రవణ్, సమతా, గాయత్రి, వీరు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పట్టణంలో బుల్లెట్ బైక్ దొంగల అరెస్టు




**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 25):** మేడ్చల్ పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా జరుగుతున్న బుల్లెట్ బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను మేడ్చల్ పోలీసులు అత్యంత చాకచక్యంగా అరెస్టు చేశారు. ఈ మేరకు మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు.శనివారం రాత్రి మేడ్చల్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పి. కిరణ్ బృందం గస్తీ నిర్వహిస్తుండగా కేఎల్ఆర్ వెంచర్ వద్ద అశోక్ (ఎ1) అనుమానాస్పదంగా రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ నడుపుతూ కనిపించాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా దొంగతనాలకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుల నుంచి సుమారు రూ.50 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో 12 రాయల్ ఎన్ఫీల్డ్ బైకులు, 5 పల్సర్ బైకులు, వెండి కుంకుమభరణి, మూడు సెల్ఫోన్లు, వైర్ కట్టర్లు ఉన్నాయి. ప్రధాన నిందితుడు అశోక్ మేడ్చల్ నివాసి కాగా, మరో నిందితుడు ఎటు ఖలీల్ అలియాస్ మహమ్మద్ కర్ణాటకలోని రాయచూర్ జిల్లా నివాసి.ఎ3, ఎ4 నిందితులు కూడా కర్ణాటకకు చెందిన వారేనని పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ పరిసర ప్రాంతాల్లో దొంగిలించిన వాహనాలకు నంబర్ ప్లేట్లు మార్చి కర్ణాటకలో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్టు ఏసీపీ తెలిపారు.

# మేడ్చల్ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపకల్పన చేసి అమలు చేసిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విలువలను కాపాడుకుంటూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని జిల్లా సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధం




**బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 25):** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధమని తహసీల్దార్ కిషన్‌నాయక్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదివారం దుద్యాల్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ సిబ్బంది, ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా, ప్రలోభాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్, ఆర్ఐ నవీన్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# మెడిసిటీ హాస్పిటల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా కొండా శ్రీనివాస్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 25):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో ఉన్న మెడిసిటీ హాస్పిటల్‌లో ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అంతర్గత ఎన్నికలు నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు ఏ. అశోక్ ఆధ్వర్యంలో, ఎలక్షన్ కమిషనర్లు టి. రాజు, జి. సంజు, వెంకటేష్ సమక్షంలో శనివారం రోజున జరిగిన ఎన్నికల్లో కొండా శ్రీనివాస్ అత్యధిక మెజార్టీతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగులంతా నమ్మకంతో తనను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అండగా నిలుస్తానని, యూనియన్‌ను మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకువెళ్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో నూతన కమిటీని కూడా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా జి. సుధాకర్ రావు, వి. జగన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌లుగా వి. బిక్షపతి, డి. పరుశురామ్, జాయింట్ సెక్రటరీలుగా బి. మిాటీయా, బానియ వి. మురళి, ట్రెజరర్‌గా వి. రామచందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బి. నర్సింగరావు, టి. రమేష్‌ను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఎం. పోచయ్య, పి. వెంకటేష్, ఎన్. సాయిబాబు, ఆర్. భాగ్య, ఎం. రమేష్, ఎన్. రాజు, వి. వెంకటేష్, వై. లావణ్యలను ఎంపిక చేసినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

# వనదేవతలను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్



**మేడిపల్లి మేజర్ న్యూస్ జనవరి 25:** ఆసియాలోని అతి పెద్ద ఆదివాసి జాతర మేడారం శ్రీ సమ్మక్క సారక్క జాతర సందర్భంగా పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ దంపతులు ఆదివారం అమ్మవార్లను దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు చేసిందని సంతోషం వ్యక్తం చేశారు.

# మామిడిపల్లిలో ఘనంగా ఇర్లగండి మైసమ్మ బోనాలు






జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి25): మామిడిపల్లి గ్రామం ధనగుట్ట దేవాలయంలో ఆదివారం ఇర్లగండి మైసమ్మ బోనాల ఉత్సవాల, సంబరాలు అంబరాన్నంటాయి. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలతో తలపై బోనాలతో డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసం, యువకుల నృత్యాల మధ్య ఊరేగింపు కొనసాగింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల వేడుకల సందర్భంగా మామిడిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బోనాల ఉత్సవాలలో మాజీ కార్పొరేటర్లు యాతం పవన్ యాదవ్, సుక్క శివకుమార్, నాయకులు నిమ్మల నరేందర్ గౌడ్, పేరమోని నరేష్ యాదవ్, లాల్ సతీష్ గౌడ్, ఈరంకి విశ్వనాథ్ గౌడ్, పందెం కొండల్ యాదవ్, గ్రామ నాయకులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడాపోటీలు స్నేహభావం పెంపుకు దోహదం

- మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా కడ్తాల్‌లో యువతకు వాలీబాల్ పోటీలు
- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వాలీబాల్ పోటీలను ప్రారంభించిన మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 25): క్రీడాపోటీలు జాతీయ సమైఖ్యతతో పాటు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్రట ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. క్రీడాకారులంతా గెలుపోటములను సమానంగా తీసుకొని గెలిచినవారు ఆనందంతో ఆగిపోకుండ, అదేవిధంగా ఓడినవారు నిరాశతో కృంగిపోకుండ మరింత పట్టుదలతో ముందుకు సాగి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం యువతకు వాలీబాల్ పోటీలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు రామకృష్ణతో కలిసి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దశరథ్‌నాయక్ మాట్లాడుతూ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం ఆనందంగా వుందన్నారు. క్రీడాకారుల ప్రతిభను చాటి చెప్పడానికి ఇలాంటి క్రీడాపోటీలు ఎంతగానో ఉపయోగ పడతాయని, క్రీడాకారులు తమలోని ప్రతిభను చాటుకుని గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు మండల స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగళపల్లి నర్సింహ్మ, మహేష్, వెంకటేష్, సంతోష్, రాఘవేందర్, నరేష్, వినయ్, జగన్, శ్రీకాంత్, రాజా , దేవేందర్, రాజేందర్, సోను, లక్ష్మణ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నం పరబ్రహ్మ స్వరూపం..అన్నదానం మిన్న

- అభాగ్యుల ఆకలిని తీర్చిన అన్నదాతల సేవాభావం
- కీ.శే. మర్రి పెంటమ్మ... కీ.శే. మర్రి ముత్యం రెడ్డి గార్ల జ్ఞాపకార్థం విశేష అన్నదాన కార్యక్రమం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 25): కీ.శే. మర్రి పెంటమ్మ వర్ధంతి, కీ.శే. మర్రి ముత్యం రెడ్డి జ్ఞాపకార్థం సందర్భంగా మాతృదేవోభవ మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమం నందు150 మంది అభాగ్యులకు విశేష అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మానవతే మతంగా ముందుకొచ్చిన కుటుంబం ఈ పుణ్యకార్యాన్ని మర్రి నర్సింహా రెడ్డి సంతోష ,వారి కుటుంబ సభ్యులు లావణ్య, సుకన్య సౌజన్య, అర్చన, మౌనిక లు,మనవళ్ళు.. మనవరాళు సహా కుటుంబ సభ్యులందరూ కలిసి నిర్వహించి

అభాగ్యుల ఆకలిని తీర్చారు. ఈ సేవా కార్యక్రమానికి ఆశ్రమ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కీ.శే. మర్రి పెంటమ్మ, కీ.శే. మర్రి ముత్యం రెడ్డి పవిత్రాత్మలకు శాంతి చేకూరాలని

ఆశ్రమం తరపున ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం.అన్ని దానాలకన్న అన్నదానం మిన్న అన్నారు.ప్రస్తుతం మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో మతి స్థిమితం కోల్పోయిన,వికలాంగులైన150 మంది అభాగ్యులు నివసిస్తున్నారనీ పేర్కొన్నారు. మాతృదేవోభవ నిర్వాహకులు గట్టగిరి మాట్లాడుతూ...పుట్టినరోజులు, పెళ్లి రోజులు, ఇతర శుభకార్యాలు ఈ ఆశ్రమంలో నిర్వహించి

ఒక్కపూట అన్నదానం ద్వారా అయినా ఈ అభాగ్యుల ఆకలిని తీర్చాలని ఆశ్రమ నిర్వాహకులు కోరుతున్నారు. మీ సహాయం.. వారి జీవనాధారం

మన ఆశ్రమానికి సహాయం చేయదలచిన దాతలు మానవతా దృక్పథంతో స్పందించి రేషన్ సరుకులు నిత్యవసర వస్తువులు కూరగాయలు మీకు తోచినంత సహాయం ఆశ్రమానికి అందించాలని విజ్ఞప్తి చేశారు.

## లీల స్పెషాలిటీ క్లినిక్స్‌ను ప్రారంభించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 25) నార్సింగి ప్రధాన కూడలిలో లీలా స్పెషాలిటీ క్లినిక్స్ ను చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. లీలా స్పెషాలిటీ క్లినిక్స్ యాజమాన్యం రోగులకు నాణ్యమైన వైద్యం తో పాటు స్థిరత్వం తో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి, అశోక్ యాదవ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు నాగేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ లు వేణు ఆదిత్య రెడ్డి పత్తి ప్రవీణ్, బిజెపి సీనియర్ నాయకులు అంజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర్య దినోత్సవం సంధర్భంగా ముగ్గులు, క్విజ్ పోటీలు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 25): గణతంత్ర్య దినోత్సవం సంధర్భంగా ప్రగతి వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆదివారం బూర్గుల గ్రామంలోని ప్రగతి వెల్ఫేర్ సోసైటీ నిర్వహించిన ముగ్గుల, క్విజ్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల మహిళలు ముగ్గుల పోటీల్లో అత్యధికంగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పోటీల్లో మహిళల, విద్యార్థుల ఉత్సాహతను పలువురు ప్రశంసించారు. అందమైన ముగ్గుల రంగవళ్ళికలు చూపరులను ఆకర్షించాయి. విద్యార్థులు క్విజ్ ప్రశ్నలకు చక్కగా సమాధానాలు అందించారు. వారికి బహుమతులను సోమవారం ప్రగతి కార్యాలయంలో అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భారత రాజ్యాంగం అమలు రోజును గణతంత్ర్య దినోత్సవంగా మనందరం పండుగలా జరుపుకుంటున్నామని ప్రగతి వెల్ఫేర్ సోసైటీ సీనియర్ మేనేజర్, కోఆర్డీనేటర్ మురళీ కృష్ణ, డ్యాగ శంకర్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ కోర్సు ట్రైనర్ వెకకిరమ, బ్యూటిషన్ కోర్స్ ట్రైనర్ కృష్ణవేణి, సభ్యులు ప్రగతి, లావణ్య, జగదీష్, శృతి, కార్తిక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి హిల్స్‌లో మంచినీటి వృథా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

**రైతు బజార్ సమీపంలో ప్రవహిస్తున్న నీరు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విన్నపం**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 25): ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 పరిధిలోని రైతు బజార్ పోచమ్మ ఆలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై గత కొద్ది రోజులుగా మంచినీటి లీకేజీ నిరంతరంగా ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. విలువైన తాగునీరు ఇలా రోడ్డుపై వృథాగా పారిపోతుండటం పట్ల స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారి కావడంతో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని, స్థానికులు వ్యక్తపరిచారు.ముఖ్యంగా రాత్రి వేళలో ప్రమాద ముప్పు మరింత పెరుగుతోందని స్థానికులు తెలిపారు. ఒకవైపు నగరంలోని అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతుంటే, మరోవైపు ఇలాంటి లీకేజీల వల్ల నీరు వృథా కావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు.ఈ సమస్యపై కామోజీ తిరుపతయ్య స్పందిస్తూ, సంబంధిత మున్సిపల్ మరియు వాటర్ వర్క్స్ అధికారులు వెంటనే స్పందించి లీకేజీని సరిచేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పన్నుల డబ్బుతో సరఫరా అవుతున్న మంచినీటిని కాపాడటం అధికారుల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకొని లీకేజీని పూర్తిగా నివారించి, ప్రజలకు ఉపశమనం కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే బిజెపి కుట్ర...



- పథకాల పేర్ల మార్పుతో పేద ప్రజల బతుకులు మారవు
- మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి
- హిందుత్వం పేరుతోనే బిజెపి రాజకీయం చేస్తుంది : చల్లా నరసింహా రెడ్డి





మొయినాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 25 ).. రాముని పేరును అడ్డం పెట్టుకొని బిజెపి కుట్ర చేస్తుందని పథకాల పేరు మార్చడంతో పేద ప్రజల బతుకులు మారవని ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే దేశంలో బిజెపి పెద్ద కుట్రకు పాల్పడుతుందని ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ అన్నారు ఆదివారం మండల పరిధిలోని తోల్కట్ట గ్రామ చౌరస్తాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అభివృద్ధిని పక్కనపెట్టి గతంలో ప్రజలకు ప్రయోజకరంగా తెచ్చిన పథకాలకు ఉన్న మహనీయుల పేర్లను మార్చే కుట్ర బిజెపి చేస్తుందని ఆయన అన్నారు నిరుపేదల ప్రయోజనాలకు ప్రవేశపెట్టిన పథకాల పేర్లను ఇప్పటికే దేశంలో బిజెపి ప్రభుత్వం 32 పథకాల పేర్లను మార్చిందని ఆయన అన్నారు పేర్లు మార్చినంత మాత్రాన పేద ప్రజల బతుకులు మారని ఆయన పేర్కొన్నారు ఇప్పటికైనా దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు ప్రయోజకరం గా ఉండే పథకాలను ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధి దిశగా పనిచేయాలని ఆయన సూచించారు బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అందరినీ ఆగ్రహానికి గురి చేస్తుందన్నారు , 140 కోట్ల భారత ప్రజలకు జాతిపితగా భావిస్తున్న మహాత్మా గాంధీ పేరిట పార్లమెంట్ చట్టం ఆమోదంతో 2005 లో ఏర్పడిందని తెలిపారు, 2006-07 లో 200 వెనుకబడిన జిల్లాలో ప్రారంభించి 2008-09 లో అన్ని రాష్టాలలో అమలు చేశారు, ప్రస్తుతం ఉన్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం 197/2025 బిల్లు ప్రవేశపెట్టింది. దీనికి ముద్దుపేరుగా జీ-రామ్-జీ పేరు పెట్టి ఎవరైనా వ్యతిరేకిస్తే రాముణ్ణి వ్యతిరేకించినట్లు అనే భావన కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారని నేపాన్ని ప్రజలపై మోపేందుకు కుట్ర చేసిందన్నారు పేరు మార్చి గత విధానాలకు మించి గ్రామీణ పేదలకు ఆర్థిక వెసులుబాటుతో పాటు జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయని అనుకుంటే పొరపాటే, కేవలం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే నూతన చట్టాన్ని తెచ్చారు ఇప్పటికే అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు మోయలేని భారంగా మారిన ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల రాష్ట్రాలు పనులకు అయ్యే ఖర్చులో 40 శాతం భరించాలని నిబంధన విధించారు, పనుల ప్రాంతాలను, పనుల స్వరూపాన్ని పూర్తిగా నిర్ణయించే అధికారం కేంద్రానికి మాత్రమే ఉండడం గమనార్హం, రాష్ట్రాల హక్కులను, ఆకాంక్షలను హరించే విధంగా కేంద్రం చట్టంలో మార్పులు చేసిందన్నారు.. ఒకవేళ పని వ్యయం ఎక్కువ అయితే మిగిలిన పని ఖర్చు పూర్తిగా రాష్ట్రమే భరించాలి, కొత్త చట్టంలో కార్మికులకు ఉపాధి కల్పించే రోజులను 100 నుండి 125 కు పెంచామని చెబుతూనే వ్యవసాయ పనులు జరిగే సమయంలో రెండు నెలలు ఉపాధి హామీ పనులు నిషేధించడం దారుణం అన్నారు , కార్మికులకు పని దినాలు కల్పించాల్సిన ప్రభుత్వం యంత్రాలను ఉపయోగించే విధంగా మార్పులు ఎందుకు మార్పులు చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు, గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కేంద్ర పథకాలలో చాలా క్రియాశీల కార్యక్రమంగా అమలవుతున్న పథకం సరిగ్గా, మొత్తం నిధులు 90 శాతం కేంద్రం ఇవ్వడం ద్వారా రాష్ట్రాలకు ఆర్థిక భారం లేకుండా అనేక పథకాలు రూప కల్పన చేసి గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కృషి చేసిందని పేర్కొన్నారు, ప్రస్తుతం ఉన్న ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో పని కార్డులు ఉన్న 9 కోట్ల మందిలో 4 కోట్ల మంది మాత్రమే ఉపాధి పొందారు, 25-26 లో ఈ సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు , బడ్జెట్ కేటాయింపులు కూడా భారీగా తగ్గాయి 20-21 లో ఒక లక్ష 11 వేల కోట్లు ఉంటే, 25-26 లో 80 వేల కోట్లకు చేరాయి,గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ భారతంలో కోట్ల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించింది, నిరుపేదలకు బరోసా ఇచ్చింది వృద్ధులకు మహిళలకు ఆర్థిక భద్రత కల్పించిందని తెలిపారు మోదీ ప్రభుత్వం తెస్తున్న వికసిత్ భారత్ జీ-రామ్-జీ బిల్లు కార్మికులకు ఉన్న పని హక్కును కాలరాసే విధంగా ఉన్నది. స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ పాత్రను చరిత్రనుండి చెరిపివేసే కుటిల ప్రయత్నం తప్ప మరొకటి కాదు, రాజకీయ అవసరాల కోసం కేంద్రం ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉంది డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాలకు మాత్రమే న్యాయం చేస్తామని బెదిరించే విధంగా చట్టంలో అధికారాలన్నీ కేంద్రం చేతుల్లో ఉంచుకోవడం దారుణం అని వారు విమర్శించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మణయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, తోల్కట్ట గ్రామం మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి హఠాన్మరణం పట్ల ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రద్ధాంజలి



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 25): చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి హఠాన్మరణం పట్ల మహే శ్వరం నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుడి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించిన ఆమె, ఆయన సేవలను స్మరించుకుంటూ లోతైన సంతాపాన్ని తెలిపారు. అనంతరం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కఠిన సమయంలో తాము పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వంగ మధుసూదన్ రెడ్డి ప్రజాసేవకు అంకిత భావంతో పనిచేసిన నాయకుడని, ఆయన అకాల మరణం ప్రజలకు తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మృతుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు.

## బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 25): కడ్తాల్ మండల కేంద్రంలోని లక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆదివారం ఆలయకమిటి చైర్మన్ పాలాది ఆంజనేయులు, నాయకులతో కలిసి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌ను ఆహ్వానించినట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈనెల 29 నుండి ఫిబ్రవరి3వ తేది వరకు నిర్వహించనున్న లక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలువిజయవంతం చేసేందుకు ఆలయకమిటి, ఉత్సవనిర్వాహకుల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేసినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి వివరించారు. వారం రోజులపాటు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ రైతుసమన్వయసమితి అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్ నాయకులు పర్వత్‌కుమార్ యాదవ్, క్యామ సత్యం తదితరులు పాల్గొన్నారని లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు.

## యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 25):యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి, శ్రీరామ కాలనీ రామ మందిరం సమీపంలో నివాసముంటున్న మొహమ్మద్ జాకర్ కుమారుడు ముస్తఫా రెహన్(18) ఫోటో ఎడిటింగ్ నేర్చుకుంటున్నాడు. ఈ నెల 24న రాత్రి సుమారు 10గంటలకు కుటుంబ సభ్యులు భోజనం చేసి నిద్రపోయారు. ఉదయం అతని భార్య శబ్నం బేగం నిద్రలేచి చూడగా వారి కుమారుడు ఇంట్లో కనిపించలేదు. వారి కుమారుడు తన ఫోన్ ను కూడా తనతో పాటు తీసుకెళ్లలేదు. దీంతో జాకెర్ తన కుమారుడు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల ఇళ్లలో వెతికాడు, కానీ ప్రయోజనం లేకపోయింది. అతను కేవలం హిందీ భాష మాత్రమే మాట్లాడుతాడని, తగు చర్యలు తీసుకోవాలని మహమ్మద్ జాకీర్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటు హక్కు వినియోగం మన అందరి సామాజిక బాధ్యత.. : డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్..



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:25): ఆదివారం నాడు మండల పరిధిలోని లాల్ పహాడ్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మండల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ పాల్గొన్నారు. భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన తర్వాత వారు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఈ రోజు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశం లో ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కునే విధంగా కృషిచేయా ల్సిన బాధ్యత మీ పై ఉందని ఆయన అన్నారు. మీరు విద్యార్థి దశ నుంచి ఓటు హక్కు పై బాధ్యతగా మెలగాలని ఆయన సూచించారు. స్వాతంత్రం రాకముందు ఓ పెద్ద ఉద్యమంగా క్విట్ ఇండియా పేరుతో ఉద్యమము మొదలుకొని నేటివరకు జరుగుచున్న ఓటు హక్కు పై ఒక్కొక్కటిగా విద్యార్థులకు డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమములో మండల రెవెన్యూ అధికారి అర్. ఐ. సలీమ్, ఉపాధ్యాయా ల్లు మంగమ్మ, అంజమ్మ, జి. పి. ఓ లు ప్రవీణ్, వెంకటేశ్, నవీన్, షబ్బీర్, శ్రీను, జంగయ్య, నర్సింహులు, రామస్వామి, సిబ్బంది వెంకటేశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరుకండి : ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్

జిల్లేడు - చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:25): నేడు ఎం పి డి ఓ. కార్యాలయంలో ఉదయం 8:40 గంటలకు స్థానిక మండల అధికారులు, నూతన సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు అందరూ హాజరు కావాలని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ కోరారు. - తహశీల్దార్ కార్యాలయంలో జండా కార్యక్రమానికి హజరుకండి... - తహసీల్దార్ జగదీశ్వర్... మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జండాను ఎగురవేసి సకాలములో తహశీల్దార్ కార్యాలయంలో జండా వందన కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని తహశీల్దార్ జగదీశ్వర్ కోరారు.